SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.



ఆంధ్రపత్రిక

302130

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 252



విజయవాడ, గురువారం 16-12-1965 THE ANDHRA PATRIKA MORNING ** 4 పుటలు : 8 పైసలు

రాష్ట్రంలో తొమ్మిది సరిహద్దు జిల్లాల్లో మాత్రమే రైతులపై ధాన్యం లెవీ

తతిమ్మా చోట్ల మిల్లర్లవద్ద వసూలు: వర్షాధార భూముల మినహాయింపు

మంత్రివర్గం నిర్ణయం: కోటా మించి ఇచ్చే రైతులకు క్వింటాల్‌కు రు. 1-50 బోనస్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 15

లోగడ నిర్ణయించినట్లు మొత్తం 17 జిల్లాలకుబదులు రాష్ట్రం సరిహద్దు జిల్లాలు తొమ్మిదింటిలో మాత్రం ధాన్యం లెవీ అమలుకు రాష్ట్రప్రభుత్వం నేడు నిర్ణయించింది నేటిసాయంకాలం ఇక్కడ జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ మంత్రివర్గ సమావేశానికి అధ్యక్షతవహించారు. మంత్రివర్గ సమావేశానంతరం ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికలవారితో మాట్లాడుతూ, రాష్ట్ర సరిహద్దు జిల్లాలైన నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, అనంతపురం, మహబూబ్‌నగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, శ్రీకాకుళంలకుమాత్రం రైతులకు ధాన్యంలెవీ పరిమితం చేయబడినట్లు తెలిపారు.

రైస్‌మిల్లులపై లెవీద్వారా ధాన్యంసేకరణను కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలోతాటు మరి ఎనిమిది జిల్లాలకు విస్తరించేటాము. రైస్‌మిల్లులపై లెవీద్వారా ధాన్యసేకరణను హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, గుంటూరు, విశాఖపట్నం, కడప జిల్లాలకు విస్తరింపచేశారు.

"షెల్లర్లు", హాలర్—మిల్—పెల్లర్ల"పై మరొక లెవీ విధించాలని మంత్రివర్గం నిర్ణయించింది. అదు వినియోగార్థం రైతులకు ధాన్యం అవసరం కనుక హోల్డ్స్‌కు ఈ లెవీ మినహాయిస్తారు. సేకరించిన ధాన్యంలో కొంతభాగం స్థానిక వినియోగార్థం ఆ యా జిల్లాకలెక్టర్ల అదీనంలో వుంచుతారు.

ధాన్యం లెవీ ప్రవేశపెట్టిన తొమ్మిది జిల్లాలలో లెవీద్వారా సేకరించినదానికంటే, ఎక్కువమేరకు రైతు ధాన్యం ఇచ్చినచో, క్వింటాల్‌కు రూపాయిన్నర చొప్పున బోనస్ చెల్లిస్తారు. ఈ తొమ్మిది జిల్లాలలోను నీటి వసరులద్వారా కాకుండా కేవలం వర్షంపై ఆధారపడి సాగుచేసే భూములపై ధాన్యం లెవీ వుండదు.

ధాన్యం లెవీ లేనిచోట రైతులు తమ ధాన్యం దిగుబడులను గురించి ప్రకటన చేయవలసివుంటుందని ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

—:o:—

ఎరువుల సప్లయి

ఆహార మంత్రి హామీ

న్యూఢిల్లీ,డిసెంబరు15:1966—67లో దేశంలో ఎరువుల సప్లయి ఈ ఏడాది కంటె మాటికి 10—15 రెట్లు అధికంగా ఉండగలదని ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిచ్చట ప్రకటించారు. కంతవరకు కేటాయించిన విదేశ ద్రవ్య నిధుల వల్లను, అందుబాటు కాగల విదేశ ఆర్థిక సహాయం దృష్ట్యాను తాను ఈ విషయాన్ని నమ్మకంగా చెప్పగలనన్నారు.

సాంద్ర వ్యవసాయ పథకం కీలక ఉద్యోగుల సభకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సంగతి చెప్పారు. అధికాహారోత్పత్తి ఆవశ్యకత, అందుకు ఎరువుల అవసరం దృష్ట్యా, ఎరువుల పెట్టుబడి గట్టి ఏర్పాట్లు తానుచేసినట్లుగా ఆయన చెప్పారు.

ఎ. సి. వివరణ

హైదరాబాదు,డిసెంబర్ 15 : ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేవేసవి అవసరం కాగల ఎరువులలో మాటికి 90 వంతులు విదేశాల నుంచి దిగుమతి కాగల ఎరువుల నుంచి వస్తుయి చేయగలరని ఆహార మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే పత్రికా విలేకరులతో చెప్పారు.

కేరళ మైసూరులకు ఆంధ్ర నుంచి ఆహార ధాన్యాల సరఫరా

మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 15—ఆహార ధాన్యాల విషయంలో మైసూరు, కేరళ రాష్ట్రాల అవసరాలను తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ అంగీకరించినదని రాష్ట్ర ఆహార శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

దీని ప్రకారం కేరళకు 15000 టన్నుల బియ్యాన్ని, మైసూరుకు 5000 టన్నుల బియ్యాన్ని వెంటనే సరఫరా చేయగలమని ఆయన అన్నారు. వచ్చే రెండు నెలల్లోను కేరళకు నెలకు 25000 టన్నుల చొప్పున ఆహార ధాన్యాలను సప్లయి చేయగలమని ఆయన చెప్పారు.

కేషనింగ్ విషయమై మొదట నిర్ణయించిన కార్యక్రమాన్ని అనుసరించలేనుకొన్నామని అంటే బహుశా ఒకటవ తేదీనుంచి హైదరాబాద్, విశాఖపట్నాలలో కేషనింగను ప్రవేశపెట్టగలమని ఆయన తెలిపారు.

నెల్లూరుజిల్లాలో బియ్యం లభ్యం కావడం లేదన్న వార్తలను శ్రీ సుబ్బారెడ్డి దృష్టికి తేగా, దానిని తాను అంగీకరించలేనని ఆయన అన్నారు.

ఆ జిల్లాలో 30000 టన్నుల బియ్యం వున్నాయని, కొరత ప్రాంతాలకు వాటిని తరలించడానికి కలెక్టర్ అవసరమైన చర్యలు తీసుకోగలరని ఆయన చెప్పారు.

ఉప్పుడు బియ్యం తయారీపై ఆంక్ష

హైదరాబాదు, డిసెంబరు 15 : 1965 ఆంధ్రప్రదేశ్ ఉప్పుడు బియ్యం (తయారీపై నిర్బంధాల) ఉత్తర్వును రాష్ట్రప్రభుత్వం జారీచేసింది. ఈ ఉత్తర్వు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, హైదరాబాదు, నిజామాబాదు, వరంగల్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, అదిలాబాద్, మెదక్, నల్గొండ జిల్లాలకు వర్తిస్తుంది. ఇది తక్షణమే అమలులోకి వస్తుంది. 1966 డిసెంబరు 31 వ తేదీవరకు అమలులో ఉంటుంది.

ఈ ఉత్తర్వు ప్రకారం జిల్లాకలెక్టర్ నుంచి పర్మిట్ పొందితేతప్ప, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఏ వ్యక్తీ అక్కడుండి, బంగారుతీగలు ధాన్యం నుంచి, హైదరాబాదు, నిజామాబాద్, వరంగల్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, అదిలాబాద్, మెదక్, నల్గొండ జిల్లాలలో పాలసున్నాలు ధాన్యంనుంచీ ఉప్పుడు బియ్యం తయారు చేయకూడదు.

ఉప్పుడు బియ్యం తయారుచేయడానికి 1958 రైస్‌మిల్లింగ్ చట్టప్రకారం లైసెన్సులుగలవారికి, లైసెన్సులు దరఖాస్తులు పెట్టినవారికికూడా యీ ఉత్తర్వు వర్తిస్తుంది.

విశాఖ పట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ తథ్యం

ఢిల్లీనుంచి తిరిగిరాగానే ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 15 :

విశాఖపట్నంలోనే ఉక్కు కర్మాగారం స్థాపన ఇక తథ్యమని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి యివాళ ఉదయం న్యూఢిల్లీ నుంచి తిరిగి రాగానే పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

"అయితే ఇక స్థానము ఎప్పుడు, విదేశ ఆర్థిక సహాయం ఎంత, నాల్గవ ప్రణాళిక పెట్టుబడిలో తగ్గింపు ఉంటుందా అనేవి మాత్రమే ఇక ఆలోచనీయాంశాలు" అని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

ఈ విషయంలో కేంద్రం రాష్ట్ర సాధనతోతో ఉంటని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. విశాఖపట్నంలో అయబడిన ఉక్కు కర్మాగారం స్థాపనకు ప్రాథమిక ఏర్పాట్లు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషిచేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. తాండవరిజర్వాయరుపై పని త్వరలో చేపట్టడమన్నట్లు ఆయన చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి వస్తావించి, వచ్చే రెండేండ్లలోను పత్తర సహాయం చేసేందుకు కేంద్రం అంగీకరించిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి లేగంపేట విమానాశ్రయంలో పలువురు మిత్రులు, సహచరులు ఘన స్వాగతం ఇచ్చారు. ముఖ్యమంత్రి లేగంపేట నుంచి నేరుగా బోలారం ఇ. ఎం. ఇ. సెంటర్‌కు వెళ్ళారు. అక్కడ గ్రామీణ పలు టోల్ పథకం శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు.

—:o:—

ముద్రాసుకు నేపాల్ రాజుమహేంద్ర రాక

ముద్రాసు, డిసెంబరు 15 : నేపాల్ రాజు దంపతులు, రాజకుమారుడు ధీరేంద్ర నేటి సాయంకాలం, పుదుచ్చేరి నుంచి యిచ్చటకు వచ్చారు. మద్రాసులో రాజదంపతులు రెండు రోజులు ఉంటారు.



బ్రిటన్ - అమెరికాల రక్షణ విధానాలు

వచ్చే 20 ఏళ్లు సమన్వయ పరచేయటం: వాషింగ్టన్‌లో చర్చలకు విల్సన్ ప్రయాణం

లండన్ డిసెంబరు 15,

వచ్చే 20 సంవత్సరాలలోను అమలు జరపవలసిన ఆంగ్లో-అమెరికన్ రక్షణ విధానాల తీరు ఒకటి రెండు రోజులలో నిర్ణయం కాబోతున్నది.

ఈ సందర్భంలో అధ్యక్షుడు జాన్సన్‌తోలాటి ముఖ్యమైన సమావేశాలు జరిపే నిమిత్తం బ్రిటన్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ నేడు అమెరికా బయల్దేరి వెడుతున్నారు. శ్రీ విల్సన్ వెంట విదేశాంగమంత్రి శ్రీ బ్రాన్సన్‌ను కలుసుకొంటారు.

శ్రీ విల్సన్ వెంట సమితి సర్వ ప్రతినిధి సభలో ప్రసంగించవలసి వుంది. రొడీషియాపై భద్రతా మండలిలో జరిగే చర్చలో కూడా ఆయన పాల్గొనవచ్చును.

శ్రీ హెరాల్డ్ విల్సన్ వెంట సర్వ ప్రతినిధి సభలో ప్రసంగించినప్పుడు తాను సభముందు నిష్క్రమించాలని లఫ్రికన్ రాజ్యాల ప్రతినిధులు నిర్ణయించుకొన్నట్లు తెలుస్తున్నది.

గోదావరి బరాజ్

రైతులు ఋణంయిస్తే వెంటనే నిర్మాణం : ఎ. సి. ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 15 : రైతులు ప్రస్తుతం ఉన్న మార్గాలతో భూమిపై ఎకరానికి 50 రూపాయల వంతున ఋణం యివ్వడానికి అంగీకరించినట్లయితే గోదావరి బరాజ నిర్మాణం వెంటనే చేపట్టగలమని రాష్ట్ర నీటిపారుదల, ఆహార శాఖల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గోదావరి బరాజ నిర్మాణానికి రూ 17 కోట్లు ఖర్చు కాగలదని అంచనా.

శ్రీ సుబ్బారెడ్డి నేడు ఢిల్లీ నుంచి తిరిగి రాగానే పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ వ్యవహారం చర్చించి రైతుల సమ్మతిని తెలుసుకోనేందుకై, తాను డిసెంబర్ 25వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు భువనేశ్వరంలో రైతుల మహాసభ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

మూగాణిభూమికి ఎకరానికి 50 రూపాయల వంతున ఋణం యివ్వడానికి రైతులు అంగీకరించినట్లయితే, జూలై నెలలో బరాజను శంకుస్థాపన చేయవలసిందిగా తాను ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రిని కోరగలనని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. మెట్టభూమి గురించి ఆయన ప్రస్తావించి, అభివృద్ధి పన్ను ద్వారా వారి నుంచి ఎకరానికి 200 రూపాయలు వసూలు చేయగలమని శ్రీ సుబ్బారెడ్డి వివరించారు.

గోదావరి బరాజ నిర్మించినట్లయితే 1½ నుంచి 2 లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం జరగగలదని లోగడ అంచనా వేసిన విషయం విదితమే.

మిత్రాసంఘం నివేదిక పరిశీలించిన పిదప, బరాజు భవిష్యత్తరంగానా లేక పోలవరంలోనా ? ఎక్కడ నిర్మించాలనే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వానికి మిత్రా సంఘం నివేదిక అప్పుడే అందిన విషయం విదితమే. ఆ నివేదికను ఇక ఇప్పుడు ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తుంది.

హుస్సేన్‌వాలా ప్రాంతంలో 15 మంది పాక్ సైనికుల వధ

పలు రంగాల్లో శత్రు దళాల కాల్పులు

న్యూఢిల్లీ, డిసెంబరు 15 : గత సోమవారం హుస్సేన్‌వాలా హెడ్‌వర్క్స్ ప్రాంతంలో భారతదళాలు నిమురకాల్పులు జరుపగా 15 మంది పాక్‌సైనికులు హతులైనారు.

లాహౌరురంగంలో పదునారు అతిక్రమణలు జరుగుతూ, యీ ప్రాంతంలో పాక్ దళాలు ఒక భారతస్థావరంపై కాల్పులు జరిపాయి. భారతదళాలు ఎదురుకాల్పులు జరుపగా 15 మంది పాక్‌సైనికులు మరణించారు.

ఆఖ్నూర్‌రంగంలో సుంటర్వాలీ ప్రాంతంపై దిన్న సాకిస్తాన్‌కుచెందిన ఎఫ్ 86 సాబర్‌జెట్ విమానం ఎగిరింది.

భాసిన్, డోగ్రాయ్, మండాట్, ఫజిల్కా ప్రాంతాలలో, యూరి, పూంచ్, మెంఢార్, రాజౌరీ, అక్నూర్ రంగాలలోని భారత స్థావరాలపైగూడ డిసెంబరు 12, 13 తేదీలలో పాకీదళాలు కాల్పులు జరిపాయి.

సమితి ఆదికారి సమక్షంలోనే హాట్‌లైన్ ప్రాంతంలో పాకీదళాలు భారతదళాలపై కాల్పులు జరిపాయి.

కాశ్మీర్ సమస్యపై పాక్ విధానాల సమర్థనకు జాన్సన్ నిరాకరణ

కమ్యూనిస్టు చైనాతో లాలూచీపట్లు అమెరికా అసంతృప్తి అయూబ్‌కు వెల్లడి

వాషింగ్టన్, డిసెంబరు 15 :

అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తో రెండున్నర గంటల సేపు ఏకాంతంగా చర్చలు జరిపినప్పటికీ కాశ్మీర్ సమస్యపై ఆయన మద్దత్తుకు పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఎట్టి హామీని పొందలేక పోయారని వ్యక్తపడుతున్నట్లు పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి తెలుపుతున్నాడు.

పాక్ అధ్యక్షుడు అయూబ్ నిన్న ఇక్కడికి వచ్చిన వెంటనే అమెరికా అధ్యక్షునితో ముఖాముఖి సంభాషణలు ప్రారంభించారు. అమెరికా అధ్యక్షుడు, అయూబ్‌ఖాన్ గౌరవార్థం చేయగున్న విందు లంచంతరం తిరిగి మరొకసారి వారు కలుసుకోవనున్నారు. నేటి సాయంత్రం వారి చర్చల ఫలితాలపై అధికార ప్రకటన వెలువడుతుంది.

ఈ చర్చల ఫలితం, పాకిస్తాన్‌పైన, తన విధానాన్ని మార్చుకోవటానికి పాక్ సంసిద్ధత పైన ఆధారపడి ఉంటుందని అభిజ్ఞులైన అమెరికన్ వర్గాల వారు పేర్కొన్నారు. అమెరికా తన విధానాన్ని మార్చుకోబోదనీ, భారత్ కూడా అందుకు సిద్ధంగా లేదనీ వారు విమర్శించారు.

భారత్, చైనాలతో పాక్ సంబంధాలను గురించి అయూబ్, జాన్సన్‌లు చర్చించారు వియత్నాం పరిస్థితి పాకిస్తాన్, భారత్‌లకు అమెరికా ఆర్థిక, సైనిక సహాయం గురించి కూడా వారు చర్చించారు. అమెరికా పాకిస్తాన్‌కు సహాయం కొనసాగించే విషయంపైవారు ఎవరికీ వివరించలేదు.

నిన్న ఈ చర్చలు ప్రారంభం కావడానికి ముందు పి. యల్. 480 క్రింద లక్ష టన్నుల గోధుమలను పాకిస్తాన్‌కు పంపుతున్నట్లు అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. ఇది సుహృద్భావ సూచనాత్మకమైన చర్య మాత్రమే అనీ, ఆర్థిక సహాయం కొనసాగించే విషయమై హామీ కాదనీ, అధికార వర్గాల వారు వివరించారు.

వైట్ హౌస్ ప్రాంగణంలో స్వాగతానికి సమాధానంలోను, అధ్యక్షునితో ఏకాంత చర్చలలోను, విదేశాంగశాఖ తాత్కాలిక మంత్రి నిన్న మధ్యాహ్నం చేసిన విందు పంట భుంతోను, పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తో తమకు చిరకాలంగా కల స్నేహ సంబంధాలు అభివర్ణించారు. ఉపాధ్యక్ష హోదాలో జాన్సన్ పాకిస్తాన్‌లో పర్యటన జరిపినప్పుడు, మూడేండ్ల క్రితం తాను అమెరికా పర్యటన జరిపినప్పుడు ఉభయుల మధ్య వ్యక్తమైన మైత్రిని అయూబ్‌ఖాన్ పదేపదే పేర్కొన్నారు.

అయితే అయూబ్ అనుసరిస్తున్న ఈ వ్యక్తిగత పరామర్శల పరిణతి అంతగా ఫలించే జూపదలేమో ఇంత వరకు వ్యక్తం

(మిగతా 2 వ పేజీలో)

సుప్రీంకోర్టుకు మొహియుద్దీన్ అప్పీలు

న్యూఢిల్లీ, డిసెంబరు 15 : లోక్‌సభకు కేంద్ర రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్ ఎన్నిక చెల్లదంటూ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై శ్రీ మొహియుద్దీన్ పెట్టిన అప్పీలును సుప్రీంకోర్టు నేడు స్వీకరించింది. ఈ అప్పీలును శ్రీ మొహియుద్దీన్ సుప్రీంకోర్టు ప్రత్యేక అనుమతిని తీసికొని దాఖలు చేశారు.

సికింద్రాబాదు నియోజకవర్గం నుంచి లోక్‌సభ ఎన్నికకు తాను పెట్టిన అభ్యర్థి పత్రాన్ని రిటర్నింగ్ ఆఫీసరు తిరస్కరించడం అన్యాయమనీ, అందువల్ల నియోజకవర్గంనుంచి ఎన్నికైనట్లు ప్రకటించబడిన శ్రీ మొహియుద్దీన్ ఎన్నిక చెల్లదని శ్రీ సుబ్బారెడ్డి దావా వేశారు. శ్రీ మొహియుద్దీన్ ఎన్నిక చెల్లదని ఎన్నికల ట్రిబ్యూనల్ తీర్పునిచ్చింది. దీనిపై శ్రీ మొహియుద్దీన్ హైకోర్టుకుఅప్పీలుచేయగా, ట్రిబ్యూనల్ నిర్ణయాన్ని కోర్టుధృవపరచింది.

బియ్యం సప్లైకి బోనస్

కేంద్రంచే కొత్తపథకం

మద్రాసు, డిసెంబరు 15 : 1966 వ సంవత్సరానికి నిర్ణయించినదానికంటే, అధికంగా తరుగురాష్ట్రాలకు బియ్యం సరఫరా చేసిన రాష్ట్రానికి ప్రత్యేకంగా బోనసు చెల్లించాలని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమూచారి ప్రతిపాదించారని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం పత్రికా విలేఖరులకు తెలియజేశారు. మిగులు రాష్ట్రాలు తరుగురాష్ట్రాలకు ధాన్యం సరఫరాను ఎక్కువ చేసేటట్లు ప్రోత్సహించటానికై యీ చర్యను తీసుకొంటున్నారు.

తరుగురాష్ట్రాలకు అధనంగా సరఫరా చేసిన ధాన్యం ధరలో 20 శాతం ధాన్యపు బోనసరూపంగా చెల్లించటం జరుగుతుంది. ఈ ధాన్యాన్ని మిగులు రాష్ట్రాలు ఏ అభివృద్ధి పథకానికో వినియోగించుకోవచ్చు.

మొదట్లో లక్షటన్నుల బియ్యాన్ని కేరళకు సరఫరా చేయగలనని ఆంధ్రప్రదేశ్ అంగీకరించిందనీ, అయితే 50 వేల టన్నులు యిచ్చే వరకు సరఫరా చేసేందనీ ఆయన అన్నారు.

డిసెంబరు జనవరి నెలల్లో కేరళకు 40 వేల టన్నుల బియ్యం సరఫరా చేయటానికి ఆంధ్రప్రదేశ్ అంగీకరించిందని శ్రీ భక్తవత్సలం అన్నారు.

జెమినీ - 6 ప్రయోగం

కేప్‌కెనెడీ, డిసెంబర్ 15 : మొదటి సారిగా రోదసీలో మరో నౌకను కలుసుకునే నిమిత్తం జెమినీ—6 రోదసీ నౌక నేడు అంతరిక్షంలోకి ప్రయోగింపబడింది.

అమెరికన్ రోదసీ యాత్రికులు వాల్టర్ షిర్రా, థామస్ స్టాఫర్డ్‌లతో ప్రయాణం చేస్తున్న ఈ జెమినీ—6 రోదసీ నౌక ఆరు గంటల వ్యవధిలో, ప్రస్తుతం భూపరిభ్రమణం గావిస్తున్న జెమినీ—7 నౌకతో కలసి విహరించడంద్వారా రోదసీ ప్రయోగాలలో నూతన చరిత్రను సృష్టించనున్నది.

ఈ ప్రయోగం జరిగిన కొద్ది నిముషాల అనంతరము జెమినీ—6 నౌక 87 నాటికల్ మైళ్ల ఎత్తోస్థానం 141 నాటికల్ మైళ్ల పూర్వ స్థానంలో కక్ష్యలో ఉన్నట్లు జెమినీ కంట్రోలు కేంద్రం ప్రకటించింది.

చైనా అణ్వాస్త్ర పాటవం పెంపు

'నాటో' సభలో మక్‌నమారా హెచ్చరిక

పారిస్, డిసెంబర్ 15 : రానున్న రెండేళ్లలో పీపుల్స్ చైనా అణ్వస్త్రాల నిల్వలను పెంపొందించుకొనవచ్చునని, ఖండాంతర చోదిత అస్త్రాలు (బాలిస్టిక్ మిస్సైల్స్) తయారు చేసే కార్యక్రమం అప్పుడే ప్రారంభించి ఉండవచ్చునని అమెరికా రక్షణమంత్రి రాబర్ట్ మక్‌నమారా నేడు తెలిపారు.

15 రాజ్యాలతో కూడిన ఉత్తర అట్లాంటిక్ రక్షణ కూటం మంత్రిమండలి సమావేశంలో మక్‌నమారా మాట్లాడుతూ, చైనా వారి ఖండాంతర చోదిత అస్త్రాల ప్రయోగం 1975లో ప్రారంభం కావచ్చునని తెలిపారు.

రాగల 24 మాసాలలో చైనా రూపొందించే చోదితాస్త్రాల (మిస్సైల్స్) సంఖ్య స్వల్పమాత్రమేనని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు. 1968—69 లో చైనా సెక్కు అణ్వస్త్ర ప్రయోగాలు చేయవచ్చునని ఆయన చెప్పారు.

సైనికంగా, ముఖ్యంగా అణుశక్తి విషయంలో చైనా బలం పెంపుదలను ఎదుర్కొనేందుకు, ఆసియాపట్ల దృష్టిని కేంద్రీకరించేందుకు నాటో సభ్యదేశాలతో భాగంగా నేడు ఏర్పాటైన నాటో మంత్రిమండలి సమావేశంలో మక్‌నమారా పై ప్రకటనలు చేశారు.

హిందూ కళాశాల కాంటీన్‌లో విద్యార్థి శవం

గూంటూరు, డిసెంబరు 15—హిందూ కళాశాల వి. యు. సి. విద్యార్థి 16 సంవత్సరాల వయస్సుగల శ్రీ అశ్వనీకుమార్ మృతదేహం ఈ ఉదయం కళాశాల 'కాంటీన్'లో కనిపించింది. నిన్న సాయంకాలం ఎన్. సి. సి. పెరేడ్‌కు హాజరై 5—30గంటలవరకు అక్కడ ఆతను వున్నాడని తరువాత ఎవరికి కనిపించ లేదని తెలుస్తోంది. అతని మృతదేహం ఎన్. సి. సి. యూనిఫారంతో వుంది. గొంతుమీద నొక్కులు కనిపిస్తున్నాయి.

కాలేజీ జవానులు ఈ ఉదయం బల్లలు కడ్డటానికి పోగా అక్కడ ఈ మృతదేహం కనిపించింది.

గుంటూరుకు పోలీసుకుక్కలు

ఈ హత్యకు సంబంధించి ఆచూకీ తీయడంలో పోలీసులకు సహాయం చేసేందుకు హైదరాబాద్‌నుంచి జిక్కి, హెలెన్ అన్న రెండు పోలీసు కుక్కలను పంపుతున్నట్లు హైదరాబాద్‌నుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తోంది. గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆభ్యర్థనపై ఈ కుక్కలను పంపారు.

నేషనల్ ట్రాన్సిస్టర్
రూ. 68 అకు మాత్రమే.

ఎన్నిట్రాన్సిస్టర్లు జపాన్‌తో తయారైనవి. పెద్దరేడియోవలె ధ్వనించుము. అత్యంతమైన రిసెప్షన్. మీరు నడుస్తు వింగీతము వినేందుకు వీలుగా బెల్టుతో పట్టీలతో కంపబడుము. 2 లోండ్లు హామీ. 2 బ్యాటరీ సెల్సుతో పనిచేయును. నిమిటుకు పూర్తి స్థితిలో పంపబడును. వి. పి. చార్జీలు రు. 4 అదనం. మీఆర్డరు: నేడే పంపండి.
VERMA & CO.,(A P.) Post Box No 1222, Delhi-6

★ టూరిస్ట్ హోటల్ ★
కాచిగూడ స్టేషన్ రోడ్, హైదరాబాద్
నేడే
ముఖ్యమంత్రి
గౌ॥ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి
గారిచే ప్రారంభింపబడుతుంది.
ఉన్నతమైన భోజన, నివాసవసతులు, రెస్టారెంటు సౌకర్యము కలదు. అన్నిరకముల ఆధునిక వసతులతో 100 కంటే ఎక్కువ గదులు. రూఫ్‌గార్డన్, ప్రశాంతమైన గదులు, సమావేశపు హాల్సు కలవు
యీ రోజునుండే ప్రారంభము
ఫోన్స్ : PBX : 44491 & 44492.

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. మార్గశిర బహుళ నవమి 1965 సం. డిసెంబరు 16 గురువారం గురు ॥ నవమి: రా. 3—45; ఉత్తర వ. 12—15; వర్జ్యం: రా. 8—11 మొదలు 9—42 వరకు.

1965 సం. డిసెంబరు 17 శుక్రవారం శుక్ర॥ దశమి: రా. 2—10; హస్త: వ. 11—4; వర్జ్యం: రా. 6—45 మొదలు 8—18 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
నరాయణుడు పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. మార్గశిర బ॥ నవమి గురు వారం

టిబెట్ ప్రజల హక్కులు

మానవుడై పుట్టిన తర్వాతి మానవునకు కొన్ని హక్కులు, అధికారాలు ఉన్నాయి. చరిత్ర ప్రారంభంలోను, మధ్యయుగంలోను ఎట్లా వున్నా, సభ్యత, నాగరికత అభివృద్ధి చెందుతూ ఉన్నకొద్దీ సర్వ దేశాలుకూడా మానవునకు గల హక్కులను గుర్తించాయి. ప్రభుత్వం అన్నది ఎంతవరకు తన పౌరులకు ఉండే హక్కులను కదిందవచ్చును అన్న విషయం మేధావుల రచనలలో అనంతంగా చర్చింపబడుతూ వచ్చింది. ప్రపంచంలో ఆయా దేశాలు తమ తమ రాజ్యాంగాలలో ప్రజల హక్కులు ఇవి—వీటిని రక్షించడం [illegible] విశ్వాసంగా పేర్కొని ఉన్నాయి. పౌరుని హక్కులను ప్రభుత్వం అతిక్రమించినప్పుడు, ఆ పౌరునకు కోర్టులనుపోయి తన హక్కులను సంరక్షించుకొనే అధికారాన్ని కూడా ఆయా రాజ్యాంగాలు సమకూర్చి వున్నాయి.

అయితే వ్యక్తిస్వాతంత్ర్యం, హక్కులు మొదలైన ఉన్నత ధర్మాలకు కమ్యూనిజం ప్రచారంలోనికి రావడంతో కొంత ప్రతిబంధకం ఏర్పడింది. కమ్యూనిస్టులు ప్రజాస్వామ్యాల విషయంలో ఒక రకమైన పద్ధతిని, తమ సొంత దేశాలలో మరో విధమైన పద్ధతిని ఈ హక్కుల విషయంలో పాటిస్తూవచ్చారు. వారు వర్గ సమాజవాదులు. ఈ వాదం అతివ్యాప్తి కిలిగింది. అధికారంలో వున్నవారికి పనికిరాని వారి నందరినీ శిక్షించడానికి, వారికి హక్కులు అన్నవి లేకుండా చేయడానికి కూడా వారు ఈ వాదాన్ని ఉపయోగించారు. చైనా దేశం కమ్యూనిస్టుల క్రిందకు వెళ్ళిన తర్వాత ఈ హక్కులను భంగపరచడం కాలరాయడం ఆ దేశంలో అధికమైపోయింది. ముఖ్యంగా టిబెట్ విషయంలో ఇది మరీ విపరీతంగా పరిణమించింది.

టిబెట్ పై సర్వాధికారం చైనాకు ఇటీవలనే లభించింది. అంతకు ముందు టిబెట్ చరిత్ర అనేక సైన్ ఎగుడు దిగుడులతో కూడిఉంది. ఒకప్పుడు స్వతంత్ర రాజ్యంగా, ఒకప్పుడు చైనా ఆధిపత్యంలో, మరీ ఇంకొకప్పుడు బ్రిటన్ యొక్క రక్షణలో ఉంటూవచ్చింది. సెహూ-చౌఎన్ లై ఒప్పందం ప్రకారం టిబెట్ పై చైనా ఆధిపత్యాన్ని భారత దేశం గుర్తించింది. అప్పుడు కూడా [illegible] దేశాన్ని కమ్యూనిస్టులు [illegible] చేయకుండా [illegible] కూడా చేస్తాయి.

టిబెట్ ను ఇట్లా స్వాధీనం చేసుకున్న తర్వాత అందులోని ప్రజలకు చైనా ఇంకా ఎట్లా వర్తించి అనుకుంటుందో మనకు తెలియదు. టిబెట్ లోనికి సైన్యాన్ని నడిపించినప్పుడు అయితే భారతదేశంతో సంధి చేసుకున్నప్పుడు టిబెట్ స్వయంపాలనం కిలిగి ఉంటుందని, టిబెట్ ప్రజల హక్కులకు ఎటువంటి భంగమూ ఉండదని చైనా హామీ ఇచ్చింది.

ఆ హక్కులను అపహరించడానికి, దలైలామా అక్కడ నిలవడానికి వీలులేని పరిస్థితులు కల్పించడానికి చైనాకు అట్టే కాలం పట్టలేదు. చైనా ఒద్దికలు పడిలేక దలైలామా భారత్ కు ప్రవాసం వచ్చేశారు. చైనా పరిపాలనం అక్కడ రాక్షస పరిపాలనంగా మారిపోయింది. ప్రజలకు భరించరాని కష్టాలు సంప్రాప్తమైనాయి. ఈ వ్యవహారం అంతా సమితిలో చర్చకు వచ్చింది. ఒకప్పుడు భారత దేశం టిబెట్ అంశాన్ని సమితి అజెండాలో చేర్చడాన్ని కూడా వ్యతిరేకించింది. చైనాను సమర్థించింది. 1959 లో, 1961 లో టిబెట్ వ్యవహారం సమితిలో ప్రస్తావనకు వచ్చినప్పుడు భారత దేశం వైఖరిలో కొంత మార్పు గోచరించింది టిబెట్ ప్రజలు చైనా ఆధిపత్యంలో పడుతున్న బాధలను భారత దేశం గమనించింది.

చైనావట్ల ఏ మాత్రం సానుభూతి అంటూ వున్నా, అది 1962 లో ఎటూ పంచలైపోయింది అందుకు కారణం వివరించవలసిన పని లేదు. ఆ తర్వాత నుంచి భారత దేశంపై చైనా బహిరంగంగానే కత్తి కిట్టింది. భారత దేశాన్ని అప్రతిష్టపాలు చెయ్యడానికి అనేకవిధాలుగా దెబ్బ తీయడానికి ప్రయత్నించింది: ప్రయత్నిస్తున్నది. భారత దేశం పట్ల పూర్వం అనుసరించి వున్న విధానాలను అన్నిటినీ వదిలిపెట్టింది. ఇంత జరిగినా చైనా పట్ల భారత దేశం తన విధానాన్ని స్పష్టంగా నిర్ణయించుకోలేని సందర్భాలు ఉన్నాయి. వీటిలో సమితిలో చైనా ప్రవేశానికి సంబంధించిన సమస్య ఒకటి. ఇటీవలవాక టిబెట్ సమస్య కూడా ఇదే పద్ధతిలో ఉంటూవచ్చింది. కాని ఇప్పుడు టిబెట్ లో ప్రజల హక్కుల పునరుద్ధరణకుగాను 7 రాజ్యాలలోనూ చైనా తీర్మానాన్ని బలపరచడానికి భారత దేశం నిశ్చయించుకొన్నది. ఇది గొప్ప విషయం.

టిబెట్ ప్రజల హక్కులు పునరుద్ధరించ చూడటం విషయంలో ప్రపంచంలోని ఇతర రాజ్యాలకన్నా భారత దేశం బాధ్యత అధికం అని చెప్పక తప్పదు. టిబెట్ కు భారత్ కు అనాదిగాఉన్న సంబంధాలు ఒక్కటేగాక టిబెట్ ను గురించి చైనా తనకు ఇచ్చివున్న హామీలను కూడా పాలించబడేట్లు భారత దేశం చూచుకోవలసి ఉంది. ఇందుకు మార్గం ఏమిటన్నది ఇక్కడి సమస్యకాదు. టిబెట్ ప్రజల హక్కులను చైనా హరించివేసిందని, వాటిని పునరుద్ధరించడం అవసరమని, అందుకోసం ప్రపంచంలోని ప్రజాస్వామ్యాలన్నీ కలసికట్టుగా పని చెయ్యాలని చాటి చెప్పవలసిన బాధ్యత భారత దేశానిదే

రష్యా యాత్రలు: షోలఖోవ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబర్ 15: మనిషిలు ఉన్నదు లేదనుకునేలా [illegible] అనేక సంస్థల [illegible] ప్రగతి [illegible] అయినప్పటికీ [illegible] షోలఖోవ్ [illegible] ఇక్కడ అన్నారు.

"నిర్మాణం పురోగమించే వేదిక వ్యాసాలు" అనే సెమినార్ లో [illegible] షోలఖోవ్ [illegible] విద్యార్థులు [illegible] విద్యార్థుల [illegible] ప్రసంగిస్తూ అన్నారు. [illegible] "లిడ [illegible]" [illegible] అయిన అన్నారు. అయితే ఈ [illegible] అతుకులైన [illegible] లేకపోయినట్లయితే, స్పీడ్ [illegible] సెల్మాలాగెర్లాఫ్ కు అయిన [illegible] అన్నారు.

"నేను కమ్యూనిస్టును, అంటే ఈ విషయంలో బాధ్యతం నేను చదివాను. నేను [illegible] ఇక్కడ నాకు [illegible] అభిప్రాయాలు కలవాడం ఉన్నాయని [illegible] వ్యక్తపడుతుంది" అని షోలఖోవ్ అన్నారు.

పొట్టి శ్రీరాములు వర్ధంతి

విజయవాడలో

విజయవాడ, డిసెంబర్ 15: పొట్టి శ్రీరాముల 13వ వర్ధంతి ఉత్సవం ఇక్కడ అనేక సంస్థల ఆధ్వర్యంలో ప్రగతి భక్తులతో నిర్వహించ బడింది. పూజా విధులు, మంత్రం, అన్నదానము మొదలగు కార్యక్రమం రా॥ ఉదయం జరిగింది.

సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ జి.ఎస్.రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి 10 మండల కాంగ్రెసు అధ్యక్షులు, కార్యకర్తలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పూజా విధులు నిర్వహించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం శ్రీయుతులు టి. ఎస్. రాజు వై. వి. రఘుపతి, కోట సుబ్రహ్మణ్యం, శ్రీమతి ఎల్. మనోహరం, శ్రీరాముల జీవిత విశేషాలను వివరించి ఆయన కార్యదీక్షను ఆత్మత్యాగాన్ని ప్రపంశిస్తూ ప్రసంగించారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెసు సేవాదళం వారి అధ్యక్షుడు యిక్కడ భగత్‌సింగ్ హౌస్‌లో ఉన్నత కమిటి కన్వీనరు శ్రీ కాకాని రామారావు ఏర్పాటు చేసిన కార్యక్రమం శ్రీ వాడ్రాసి పేర్న అధ్యక్షతన క్రింద జరిగింది. విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ శ్రీ కాకాని వెంకటరత్నం (పేర్ని) పూజా విధులు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి శ్రీ సమ్మర్ధ నందిత ముఖ్యులు పౌరోహిత్యం వహించారు. రెండు నిమిషాల మౌనం అనంతరం శ్రీయుతులు అన్నదానపు సుబ్బారావు గుప్త, పి. సూర్య ప్రకాశరావు, హనుమంతరావు కోటేశ్వర్లు, కూనాల పూర్ణచంద్రరావు ప్రసంగించారు. తదుపరి పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ దళవాయి సుబ్బారావుయ్య అధ్యక్షతలో 5 వేల మందికి అన్నదానం జరిగింది. కేంద్ర నీటి పారుదల శాఖామంత్రి డా. కె. ఎల్. రావు పట్టణ ప్రారంభించిన రు 116—లు పరాళం ప్రకటించారు. బిల్లా కలెక్టరు, మొదలగు పలువురు అధికార అధికారులు శ్రీమతి పోతిన అచ్చాయమ్మ శ్రీ బి. ఎస్. రాజు పాల్గొన్నారు. నీలం సంజీవరెడ్డి సేవాదళ సంఘ అధ్యక్షులు శ్రీ బజవా అప్పన్నస్వామి సందర్శన చేశారు.

శ్రీ కన్యకా పరమేశ్వరి అన్నదాన క్షేత్రం కమిటీ వారు యీ ఉదయం పూజా కార్యక్రమం, వేదపారాయణ నిర్వహించి అన్నదానం చేశారు.

మున్సిపల్ సమావేశం వాయిదా

విజయవాడ, డిసెంబరు 15—పొట్టి శ్రీరాముల వర్ధంతి సందర్భంగా ఇక్కడి ఏర్పాటు చేయబడిన పురపాలక సంఘ అత్యవసర సమావేశం చర్చనీయాంశాలు చర్చించకుండా వాయిదా పడింది. సభ్యులు, అధ్యక్షులు అధికారులు అందరు చేరి నిలబడి రెండు నిమిషాల మౌనం పాటించిన తరువాత సమావేశం వాయిదా వేసినట్లు ప్రకటించారు.

అయూబ్ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

కాశేదు.

ఆసియాలో శాంతి స్థాపన, అందుకు అనుసరించవలసిన మార్గాలను గురించి వారు చర్చించారు.

పాకిస్తాన్‌లో తమ సైనిక స్థావరాలను బలగాన్ని అమెరికా పరిమితం చేయటం సంభవమని న్యూఢిల్లీలోని దౌత్య వర్గాలను ఉదహరిస్తూ నాషెన్ విలేఖరి పేర్కొంటున్నారు.

టర్కీకు వ్యతిరేకంగా తమ సైనిక వ్యూహంలో పెషావర్‌లోని సైనిక స్థావరానికి అంతగా ప్రాధాన్యం లేదనీ, అయుధోత్పత్తిలో సాధించిన పురోగతి దృష్ట్యా, దానిని కొనసాగించటం అవసరమనీ అమెరికన్లు అయూబ్‌కు స్పష్టపరచటం సంభవం. ఈ స్థావరాలను ఎరగా చూపుతూ ఇతోధికంగా ఆయుధ సహాయాన్ని పొందటానికై పాకిస్తాన్ వేస్తున్న ఎత్తులు అమెరికా వాయకుల వద్ద అంతగా పని చేయబోవనేది స్పష్టం.

ఏమైనా, పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం ఆశ అంతరించినట్లేనని దౌత్య వర్గాలవారు భావిస్తున్నారు.

చైనా, పాక్ సేనానుల మధ్య పెంపొందుతున్న సహకారం పట్ల అమెరికన్ వర్గాలవారు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

టిబెట్ జాతి నిర్మూలనకు చైనా ప్రభుత్వ రాక్షసకృత్యాలు

సమితి సర్వ ప్రతినిధి సభలో భారత ప్రతినిధి నిశిత విమర్శ

బర్మాయ్యవసరి, డిసెంబర్ 15:

టిబెట్‌లో అత్యంత దారుణంగా జాతి నిర్మూలనా విధానాన్ని అమలు జరుపుతున్నదనీ, అల్పసంఖ్యాకి వర్గాన్ని అణచివేస్తున్నదనీ, కమ్యూనిస్టు చైనాను భారత్ నిశితంగా విమర్శించింది.

సమితి సర్వ ప్రతినిధి సభలో ప్రసంగిస్తూ, టిబెట్‌లోని దుర్భర పరిస్థితి యావత్ప్రపంచం శ్రద్ధగా గమనించటం అవసరమని భారత ప్రతినిధి డాక్టర్ రఫీక్ జకారియా అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: చైనా ప్రభుత్వం టిబెట్ అంటేనీ విస్తృతమైన సైనిక శిబిరంగా మార్చి వేసింది. టిబెటన్‌లు బానిసంపిలె వెట్టిచాకిరీ చేయవలసిన పరిస్థితికిలోనైనారు.

టిబెట్ సమస్యను శాంతియుతంగా పరిష్కరిస్తానని చైనా హామీ ఇచ్చినందున ఆ విషయాన్ని సమితి సర్వప్రతినిధి సభలో ప్రవేశపెట్టటాన్ని భారత్ లోగడ వ్యతిరేకించింది.

కాలం గడిచిన కొద్దీ భారత్ ఆశ నిరాశ అయింది. తమ వాగ్దానాలను పాటించే ఉద్దేశం చైనీయులకు లేదని తరువాతి సంఘటనల్లో స్పష్టపడింది. టిబెట్ పరిస్థితి మెరుగు పడటానికి మారుగా రానురాను మరింత క్షీణించింది.

పొత్యాకాండ, మూకుమ్మడిగా ప్రవాస శిక్షలు, అస్తులను స్వాధీనపరుచుకోటం, తమ విధానాలకు అనుకూలంగా పిల్లలకు తమ సిద్ధాంతాలను నూరిపోయటం వంటి పద్ధతులను చైనా ప్రభుత్వం అనుసరిస్తున్నది. టిబెట్ ప్రజల భావాలు, ఆకాంక్షలను పూర్తిగా నిర్లక్ష్యం చేసి ప్రవర్తిస్తూ గుర్తించిన మానవ హక్కులను పట్టుపెట్టి, ఈ అత్యాచారాలను చైనీస్ పాలకులు అత్యంత క్రూరంగా అమలు జరుపుతున్నారు. ఉద్దేశపూర్వకంగా టిబెటన్ జాతీయావళి అణచివేయబడుతున్నది.

అత్యంత విషాదకరమైన ఈ పరిస్థితిని బహిర్గతపరచటం సవరించటం మానుకుని ఊరుకోజాలదు.

చైనా కబంధహస్తం క్రిందకు వచ్చినప్పటి నుంచి, టిబెట్ ప్రజలు ప్రపంచపు మనస్సాక్షిగా ఎరుగనంత దారుణ నిర్బంధ విధానానికి గురి అవుతూ వచ్చారు.

"ప్రజాసేవ సంస్కరణల" అనుపేరు జరుపుకుని, విప్లవ ప్రచారాల శక్తులతో పోరాటం పేరిట చైనా ప్రభుత్వం అత్యంత దారుణమైన జాతి నిర్మూలన విధానానికి పూనుకొన్నది.

ఈ అణచివేత, టిబెట్ జాతిని బానిసలుగా మార్చి వేయటం పట్ల నిరసనగా దలైలామా తప్పించుకు వచ్చి భారత్‌లో నివసిస్తున్నారు. భారత్‌లో నేడు 50 వేల మందికి పైగా టిబెటన్ శరణార్థులు నివసిస్తున్నారు. టిబెట్ అంతటినీ ఒక సైనిక శిబిరంగా మార్చివేసి ప్రజల చేత వెట్టి చాకిరీ చేయిస్తున్నందున, అక్కడి నుంచి శరణార్థులు రావటం ఇంకా కొనసాగుతూనే ఉన్నది.

చైనా దమన నీతి పూర్వం సామ్రాజ్య వాదులు తమ వలసలలో ప్రజలను అణచివేసిన పద్ధతులన్నా మించి పోయింది.

చైనీస్ ప్రభుత్వం భూసంస్కరణలనే సాకుతో టిబెట్ రైతులను బానిసలుగా చేస్తున్నది.

దలైలామాకు, ఆయన అనుయాయులకు భారత్ సహానుభూతి పూర్వకంగా ఆశ్రయాన్ని ఇస్తుందని, భారత ప్రతినిధి హామీ ఇచ్చారు.

"టిబెట్‌లో చైనా దమన నీతి, దుర్భర పరిస్థితులు అంతమొంద గలవనీ, ప్రపంచంలో అన్ని రాజ్యాల ప్రజలు అనుభవిస్తున్న మానవతా హక్కులు వారికి లభించ గలవనీ ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

ఫిలిప్పైన్స్ ప్రతినిధి విమర్శ

అత్యంత దారుణమైన సామ్రాజ్యవాద, వలస తత్వ విధానాల రీతిలో టిబెట్‌ను కమ్యూనిస్టు చైనా నేడు క్రూరంగా అణచివేస్తూ, భయానక పరిస్థితులను కల్పిస్తున్నదని ఫిలిప్పైన్ ప్రతినిధి శ్రీ సెల్వడార్ లోపెజ్ విమర్శించారు.

ఆయన ఇంకా యిలా అన్నారు: హిమాలయ సీమలోని ఈ రాజ్యాన్ని చైనా ఒక సైనిక శిబిరంగా మార్చివేసింది. చిత్రహింసలు, నిర్బంధ కార్మిక శిబిరాలు, కుటుంబాల విచ్ఛిత్తి, బలవంతంగా తమ సిద్ధాంతాలను ప్రజలపై రుద్దటం అనే పద్ధతులను చైనా అనుసరిస్తున్నది.

టిబెట్‌లో మానవ హక్కులను చైనీస్ ప్రభుత్వం అణచి వేయటాన్ని ఖండిస్తూ ఫిలిప్పైన్స్, ఎల్‌సాల్వడార్, ఐర్లండ్, ఎథియోపియా, హంగ్రీ, నికరాగువా, థాయ్‌లాండ్ దేశాలు తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి.

—:o:—

బ్రిస్బేన్ క్రికెట్ టెస్టు డ్రా

బ్రిస్బేన్, డిసెంబర్ 15: ఇంగ్లండ్, ఆస్ట్రేలియాల మధ్య ఇక్కడ జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టు నేడు డ్రాతో ముగిసింది.

తుది స్కోరు: ఆస్ట్రేలియా: అరు వికెట్లకు 443 పరుగులు (డిక్లేర్),

ఇంగ్లండ్: మొదటి ఇన్నింగ్స్: 280, రెండవ ఇన్నింగ్స్ మూడు వికెట్లకు 186 పరుగులు.

బ్రిటన్‌తో గినీ తెగతెంపులు

టాంజానియాకూడా

లండన్, డిసెంబర్ 15—

రొడీషియా సమస్యపై ఆఫ్రికన్ రాజ్యాలు సమైక్యతను సంస్థ చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని, గినీ నేడు బ్రిటన్‌తో తన సంబంధాలను తెగతెంపులు చేసుకొన్నది.

గినీ అధ్యక్షుడు సెకూటూరే గత అర్ధరాత్రి గడువు కొదిసేపటికిదేశవ్యాప్తంగా జరిగిన రేడియో ప్రసారంలో ఈ మేరకు ప్రకటన చేశారు.

కానాక్రీలోని బ్రిటిష్ రాయబార కార్యాలయాన్ని మూసివేస్తున్నట్లు కూడా ఆయన తెలియజేశారు.

సెకూటూరే రేడియో ప్రకటన గత అర్ధరాత్రి ఇక్కడ విడివబడింది.

ఆఫ్రికన్ రాజ్యాల సమైక్య సాధన సంస్థ తీర్మానాన్ని పాటించిన ఆఫ్రికన్ దేశాలలో గినీ మొదటిది అయింది.

డిసెంబర్ 15 నాటికి రొడీషియాలోని స్మిత్ ప్రభుత్వంపై బ్రిటన్ చర్యను తీసుకొనక పోయినట్లయితే, దానితో దౌత్య సంబంధాలను రద్దుచేసుకొనాలని సమైక్య సాధన సంస్థ తన సభ్య దేశాలకు విజ్ఞప్తి చేసింది.

తమ దేశంకూడా నేటి అర్ధరాత్రినుంచి బ్రిటన్‌తో సంబంధాలను రద్దు చేసుకుంటున్నట్లు టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నైరేరే ఈ రోజు డార్‌ఎస్ సలాంలో ప్రకటించారు.

రొడీషియాలో ఇయన్‌స్మిత్ ప్రభుత్వాన్ని కూల్చదానికి తమ బ్రిటిష్ అధ్యక్షులు పిలుపునిచ్చినట్లు టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నైరేరే ఈ రోజు డార్‌ఎస్ సలాంలో ప్రకటించారు.

ఆఫ్రికన్ల కోర్కె వాస్తవం: పల్సన్ ప్రకటన

రొడీషియాపై రాజకీయ, ఆర్థిక నిరోధం అను బ్రిటన్ కట్టుదిట్టంగా విధించి అమలు జరుపుతున్నదని, అందుచేత శాంతిపూర్వక ప్రభుత్వాన్ని అణచివేయడానికి క్షత్రియమైన పనగడువును నిర్ణయించడం అవాస్తవికమని ప్రధాని హెరాల్డ్ విల్సన్ నిన్న కామన్స్ సభలో పేర్కొన్నారు.

దిగుమతులపై ఆధారపడితే ప్రభుత్వ ప్రోత్సాహం వుండదు

పారిశ్రామికులకు సింగ్ హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 15 ప్రాథమికంగా దిగుమతులపైనే ఆధారపడివున్న పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వబోదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ అన్నారు.

దిగుమతులకు ప్రత్యామ్నాయ సరుకుల ఉత్పత్తికి చిన్నతరహా పరిశ్రమలు పూనుకుటున్నాయి. అయితే పెద్ద తరహా పరిశ్రమలు మరుకు అనుగుణంగా దిగుమతి సరుకులు లభించి తీరుతాయనే నమ్మకంతో ఉన్నాయని శ్రీ సింగ్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక మండలి సభ్యులను అఖిలభారత ఉత్పత్తిదారుల మండల ఆంధ్రశాఖ సభ్యులను కేంద్ర మంత్రి శ్రీ సింగ్ ఆదివారము కలుసుకున్నారు.

